# ‘దిగుమతుల ప్రతిష్ఠాపన.. ఎగుమతుల ప్రోత్సాహం’

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

## భారతదేశం-విదేశీ వర్తక విధానం

**వర్తక విధానం:** ఒక దేశ విదేశీ వర్తకానికి సంబంధించి ఆ దేశ ప్రభుత్వం అవలంబించే పద్ధతులను, నియమ నిబంధనలను ‘వర్తక విధానం’ తెలియజేస్తుంది.

**ప్రపంచ దేశాలు రెండు రకాల వర్తక విధానాలు పాటిస్తాయి.**

1. రక్షణాత్మక వర్తక విధానం
2. స్వేచ్ఛా వ్యాపార విధానం

- ఎలాంటి విదేశీ వర్తకాన్ని కలిగి ఉండని దేశాన్ని ‘అటార్కి’, ‘లేదా క్లోజ్డ్ ఎకానమీ’ అంటారు.
- భారతదేశం –విదేశీ వర్తక విధానం
- భారతదేశం అవలంబించిన విదేశీ వర్తక విధానాన్ని వివిధ దశల వారీగా విభజించవచ్చు.

**1950–80**

- ఈ దశలో భారతదేశం ‘రక్షణాత్మక విదేశీ వర్తక విధానం’ అవలంబించింది. ఇందులో మూడు ముఖ్యాంశాలుంటాయి.
  ఎ. దిగుమతులపై ఆంక్షలు విధించడం
  బి. దిగుమతుల ప్రతిస్థాపన విధానం
  సి. ఎగుమతుల ప్రోత్సాహ విధానం
- స్వాతంత్ర్యానంతరం మొదట ఆహార కొరతను అధిగమించడానికి వాటిని దిగుమతి చేసుకోవడం, భారీ– మౌలిక పరిశ్రమల స్థాపన కోసం మూలధన వస్తువులను దిగుమతి చేసుకోవడం ఎక్కువగా ఉండేది. కాని దిగుమతులకు సరిపడా ఎగుమతులు చేయలేకపోవడం వల్ల దేశ ఖజానాలో ఉన్న విదేశీ మారక ద్రవ్య నిల్వలు భారీగా తగ్గిపోయేవి.
- దీతో 1956– 57 నుంచి దిగుమతులపైన కఠినమైన ఆంక్షల విధానాలు ప్రారంభించారు. ఉదా: Licencing Quota) విధించడం మొదలైనవి.
- సొంత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఎగుమతి చేసుకునే వస్తువులను దేశంలోనే ఉత్పత్తి చేయడం ద్వారా ‘దిగుమతుల ప్రతిష్టాపన–ఎగుమతుల ప్రోత్సాహం’ సాధించాలని తద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పొదుపు చేయాలని భావించారు. అయినప్పటికి ‘Developmental imports - లేదా Anti Inflationary Imports అనుమతించబడ్డాయి.

2. 1980 నుంచి ఆర్థిక సంస్కరణల ప్రవేశం వరకు

- 1977–78 దిగుమతుల సరళీకరణ ప్రారంభమై 1980 దశకం నుంచి విదేశీ వర్తకంలో అనేక సరళీకరణ చర్యలు ప్రవేశపెట్టారు.

**3. 1991 ఆర్థిక సంస్కరణలు– నూతన విదేశీ వర్తక విధానం**

- 1991లో ఇండియాలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, 1995లో ఏర్పడిన డబ్ల్యూటీవోలో భారత్ వ్యవస్థాపక సభ్య దేశంగా ఉండటం వంటి కారణాల వల్ల దేశ విదేశీ వర్తక విధానంలో అనేక సరళీకరణ చర్యలు ప్రవేశపెట్టబడి ప్రపంచీకరణ దిశగా చర్యలు చేపట్టారు.

**భారతదేశం–EXIM పాలసీలు**

- అబిద్ హుస్సేన్ కమిటీ (1984) సిఫారసులతో ఇండియా– విదేశీ– వర్తక విధానంలో EXIM పాలసీలు ప్రవేశపెట్టబడ్డాయి. EXIM పాలసీలను Export-Import పాలసీలు అంటారు.

EXIM Policy

1. దిగుమతులపై సుంకాలు తగ్గించడం ప్రారంభమైంది.
2. Second Hand Goodsను దిగుమతి చేసుకోవడం అనుమతించబడింది.
3. ఎక్కువ మూలధన వస్తువులను OGL (Open General Licence) కేటగిరీ కింద ఉంచి Licencing, Certificate, Clearance లుగా సరళీకరించి దిగుమతి చేసుకునే వెసులుబాటు కల్పించారు.
4. రిజిస్టర్డ్ ఎగుమతిదారులకు మూలధన వస్తువులను దిగుమతి చేసుకునే వెసులుబాటు కల్పించారు.
5. ఎగుమతి చేసే వస్తు, సేవల ఉత్పత్తి కోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం దిగుమతులు సరళీకరించారు.
6. ఎగుమతులను ప్రోత్సహించడానికి Export House, Trading House, star Trading House మొదలైనవి ఏర్పాటు చేశారు. పై చర్యల ఫలితంగా 1985 నుంచి 1991 మధ్యలో దిగుమతులు విపరీతంగా పెరిగాయి. కాని ఎగుమతులు అనుకున్న విధంగా పెరగకపోవడం వల్ల 1991 నాటికి చెల్లింపుల శేషం సమస్య BOP Crisis) ఏర్పడింది.

**EXIM Policy (1992-97)**

1. 1991 ఆర్థిక సంస్కరణల ప్రవేశం అనంతరం ప్రవేశపెట్టారు.
2. ఇందులో విదేశీ వర్తకానికి సంబంధించి Licencing, Certificate,Clearance వంటి విధానాలు రద్దయ్యాయి.
3. దిగుమతులపై సుంకాలు కస్టమ్స్ డ్యూటీ భారీగా తగ్గించారు. 1996లో 6,000 పైగా వస్తువులపై దిగుమతి సుంకాలు తొలగించారు.
4. Export Led వృద్ధిని సాధించాలి
5. Look East Policy నినాదాన్ని నాటి భారత ప్రధాని పీవీ నరసింహారావు ఇచ్చారు.

EXIM **(1997–2002)**

- 2000–01లో 714 అంశాలు, 2001–02లో 715 అంశాలపైన, దిగుమతులపై పరిమాణాత్మక ఆంక్షలు తొలగించబడ్డాయి. ప్రత్యేక ఆర్థిక మండళ్లు (SEZ-Special Economic Zones) ఏర్పాటు ప్రారంభించబడింది.

**EXIM Policy (2002-2007)**

- 2004లో అర్ధంతరంగా నిలిపివేయబడింది. వ్యవసాయ ఉత్పత్తులు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులు, వస్త్రాలు, ముత్యాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎగుమతులు పెంచాలనే లక్ష్యంతో ఈ విధానం ప్రవేశపెట్టారు.

**Foreign Policy (2004-09)**

- విదేశీ వర్తక విధానాన్ని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అంతకు ముందున్న EXIM Policy స్థానంలో 2004 నుంచి ప్రారంభించారు.

**2009 నాటికి కింది లక్ష్యాలు సాధించి ఉండాలి.**

ఎ. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశ విదేశీ వాణిజ్య వాటాను 1.5 శాతానికి పెంచాలి.
బి. భారతదేశ ఎగుమతుల విలువను 200 US బిలియన్ డాలర్లకు పెంచాలి.

**పై లక్ష్యాల సాధనకు కింది చర్యలు చేపట్టారు.**

1. Serve From India
ఎ. రెండోసారి ఎగుమతులు, దిగుమతులు చేసేటప్పుడు చెల్లించవలసిన సుంకం నుంచి మినహాయింపు పొందడానికి 2004 కంటే ముందు DEPB (Duty Entitlement Pass Book) పథకం ప్రవేశపెట్టారు.
బి. రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువ గల సేవలను ఎగుమతులు చేసే వారిని ప్రోత్సహించేందుకు దీన్ని ప్రవేశపెట్టారు.
సి. సేవారంగం అభివృద్ధికి ‘New Service Export Promotion’ ను ఏర్పాటు చేశారు.



2. Focus Product Scheme

**ఈ పథకం కింద 6 రకాల వస్తువులను ఎగుమతి చేసే వారికి 10 శాతం సుంకం రాయితీ లభిస్తుంది.**
ఎ. మత్స్య ఉత్పత్తులు
2. తోలు ఉత్పత్తులు
3. చేతి వృత్తుల ఉత్పత్తులు
4. స్టేషనరీ ఉత్పత్తులు
5. అగ్గి పెట్టెలు, బాణా సంచాలు

3. Focus Market Scheme
గుర్తించిన 49 దేశాలకు భారత్ నుంచి చేసే ఎగుమతులపైన 10 శాతం సుంకం రాయితీ లభిస్తుంది.

4. Traget Plus Scheme
నిర్దేశించిన లక్ష్యం కంటే 20 శాతం ఎక్కువ ఎగుమతులు చేసే వారికి 10 శాతం సుంకం రాయితీ లభిస్తుంది.

**5. విశేష క్రిషి ఉపజ్ యోజన**
వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడానికి ఈ పథకం తీసుకొచ్చారు. 2007–08లో దీని పేరును క్రిషి ఉపజ్ గ్రామ్ ఉద్యోగ్ యోజనగా మార్చారు.

Foriegn Trade Policy (2009-2014)

**లక్ష్యాలు :**
1. ప్రతి సంవత్సరం ఎగుమతుల్లో 25 శాతం వృద్ధి రేటును సాధించాలి.
2. 2014 నాటికి 2009లో ఉన్న ఎగుమతుల విలువను రెట్టింపు చేయాలి.
3. 2020 నాటికి ప్రపంచ వాణిజ్యంలో ఇండియా వాటాను 3 శాతానికి పెంచాలి.

**అమలు విధానం**

1. Focus Product Scheme కింద ఉన్న 10 శాతం ఎగుమతి రాయితీలను 13 శాతానికి పెంచాలి.
2. Focus Market Schemeలో భాగంగా ఉన్న 49 దేశాలకు అదనంగా మరో 26 దేశాలు చేర్చారు. (49+26=75 దేశాలు)
3. ఇండియా నుంచి చేసే ఎగుమతుల హౌస్‌లను 5 రకాలుగా విభజించారు.
4 DEPB పథకాన్ని 2010 వరకు కొనసాగించాలి
5. Serve From India, Target plus Scheme, KUGUY పథకాలను కొనసాగిస్తారు.

**Foreign Trade Policy (2015-2020)**

– దీన్ని 2020 నుంచి 2022 వరకు పొడిగించారు.
– 2022లో భారతదేశం UAE, ఆస్ట్రేలియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసింది.

**లక్ష్యాలు**

1. 2013–14లో భారతదేశం ఎగుమతుల విలువ 465– US బిలియన్ డాలర్లు. దీన్ని 2020 నాటికి 900 US బిలియన్ డాలర్లకు పెంచాలి.
2. 2013–14లో ప్రపంచ వాణిజ్యంలో ఇండియా వాటా 2 శాతం. దీన్ని 2020 నాటికి 3.5 శాతానికి పెంచాలి.
3. WTOతో సంబంధం లేకుండా Bilateral, Multilateral ప్రాంతీయ వాణిజ్య ఒప్పందాలను చేసుకోవాలి.
4. భారత విదేశీ వర్తకాన్ని విస్తరింపచేసి Make In india, Skill India, Digital India వంటి పథకాలకు ఊతమివ్వాలి.

**అమలు విధానం**

1. **ప్రాంతీయ వ్యూహం:** భారతదేశం ఎగుమతులు చేసే దేశాలను 8 ప్రాంతాలుగా విభజించి ఎగుమతులపై ప్రాంతాన్ని బట్టి రాయితీలు అందించారు.
   1. USA, EU ప్రాంతం
   2. SAARC దేశాలు
   3. Asian దేశాలు
   4. North Asian దేశాలు
   5. రష్యా 6. లాటిన్ అమెరికా
   7. చైనా 8. జపాన్
2. గత 2 సంవత్సరాల ఎగుమతుల విలువ సామర్థ్యాన్ని బట్టి ఎగుమతిదారులకు హోదా ఇవ్వబడింది.
3. ఎగుమతులను ప్రోత్సహించడానికి కింది ఎగుమతి జోన్లను ఏర్పాటు చేస్తారు.
   1. 100% Export Oriented Units
   2. Software Technology Park
   3. BioTechnology Park
   4. Electronic Hardware Technology Park
4. MEIS (Merchandised Exports from India Scheme

**గతంలో ఉన్న కింది పథకాలను ఇందులో విలీనం చేశారు.**
1. FPS-Focus Product Scheme
2. FMS-Focus Market Scheme
3. MLFPS-Market Linked Focus Product Schem
4. Target Plus Scheme
5. VKGUY-Visesha Krishi Grameena Udyog Yojana
6. AIIS-Agriculture infrastructure incentive scripts

- దీని కింద ఉత్పత్తి సేవా సంస్థలకు 5 శాతం ఇవ్వబడుతుంది. దీన్ని కస్టమ్స్ సుంకాలు, ఎక్సైజ్ సుంకం, సేవా పన్ను చెల్లించేటప్పుడు ఉపయోగించుకోవచ్చు.
- WTO నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడానికి trade council, national committee on trade fecilitationలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.
- ఈ పథకం కింద భారత్ నుంచి ఎగుమతులు చేసే దేశాలను 3 రకాలుగా విభజించారు.
  1. Traditional దేశాలు (30 దేశాలు)
  2 Emerged దేశాలు (139 దేశాలు)
  3 ఇతర దేశాలు (70 దేశాలు)

5. SEIS (Service Export from India Scheme
గతంలో ఉన్న Serve from India స్థానంలో ప్రవేశపెట్టబడింది. 5 శాతం duty scripts సౌకర్యం దీనికి కూడా వర్తిస్తుంది.
6. EPCG (Export Promotion Capital Good)
ఈ పథకం కింద మూలధన వస్తువులను దిగుమతి చేసుకొని సుంకం రాయితీ పొంది, వస్తు సేవలను ఉత్పత్తి చేసి రానున్న 6 సంవత్సరాల్లో పొందిన సుంకం రాయితీకి 6 రెట్లకు సమానమైన వస్తు సేవలను ఎగుమతి చేయవలసి ఉంటుంది. దీన్ని Export obligation అంటారు. పాలసీలో EPCG కింద ఉన్న Export obligationను 25 శాతం తగ్గించారు.
7. MSME (Micro Small Medium Enterprises)ల నుంచి ఎగుమతిదారులకు వడ్డీ రాయితీ అందిస్తూ పరపతి సౌకర్యం కల్పిస్తారు.
8. Ease of doing Businessను మెరుగుపరచడానికి Online filling of documents కి అవకాశం కల్పించారు.
9. డిఫెన్స్, మిలటరీ, ఎయిర్‌ఫోర్స్, అణు విద్యుత్ శక్తికి సంబంధించిన తప్పనిసరి ఎగుమతుల కాలాన్ని 18 నెలల నుంచి 24నెలలకు పెంచారు.

- 2015–20 పాలసీ 3 అంశాలను విస్మరించింది.
1. విదేశీ పర్యాటక రంగాన్ని ప్రక్షాళన చేయడానికి సరైన విధానం లేదు.
2. MSMEలకు ప్రాధాన్యం ఇవ్వలేదు.
3. ఎగుమతులను ప్రోత్సహించే, సౌకర్యాలు కల్పించే సంస్థలకు అంత ప్రాధాన్యం ఇవ్వలేదు.

**వడ్డీ సమానీకరణ పథకం**

- ఎగుమతిదారులకు ఎగుమతి చేసే ముందు, తర్వాత రూపాయి ఎగుమతి క్రెడిట్‌లపై బ్యాంకులు విధించే వడ్డీ రేట్లలో ప్రయోజనం చేకూర్చేందుకు ఈ పథకం రూపొందించారు. పథకాన్ని పొడిగిస్తున్నప్పుడు 2021, అక్టోబర్ 1 నుంచి సబ్‌వెన్షన్ రేట్లు కూడా తగ్గించబడ్డాయి.

‘జీనియస్ పబ్లికేషన్స్’ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

## హిందుస్థాన్ షిప్‌యార్డ్‌లో...

**హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 57
- **పోస్టులు:** డిప్యూటీ జనరల్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, మెడికల్ ఆఫీసర్, సీనియర్ అడ్వైజర్, కన్సల్టెంట్ తదితరాలు
- **విభాగాలు:** లీగల్, సీఎస్, ఫైర్ అండ్ సేఫ్టీ, సబ్‌మెరైన్, హెచ్‌ఆర్, ఇంజినీరింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 20
- **వెబ్‌సైట్:** https://www.hslvizag.in

## సిడ్బీ లో...

**స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 22
- **పోస్టులు:** కన్సల్టెంట్ క్రెడిట్ అనలిస్ట్, అకౌంట్స్ అండ్ ట్యాక్స్ కన్సల్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 10
- **వెబ్‌సైట్:** https://www.sidbi.in

## బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలు

**రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ నర్సింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ప్రకటన విడుదల చేసింది.**

- **కోర్సు:** బీఎస్సీ (నర్సింగ్)
- **కాలవ్యవధి:** నాలుగేండ్లు
- **అర్హతలు:** కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్ (బైపీసీ) లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. టీజీ ఈఏపీసెట్–2024 స్కోర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 14
- **వెబ్‌సైట్:** http://https//www.knruhs.telangana.gov.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: ఉద్యమ చరిత్ర, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారత సైన్యం చేపట్టిన ‘ఆపరేషన్ గుడ్‌విల్’ ఎటువంటి కార్యక్రమం?

గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

## క్షిపణులు

**1. కింది వాటిలో SAM-Surface Air Missileను గుర్తించండి.**
ఎ) త్రిశూల్ బి) బ్రహ్మోస్
సి) పృథ్వీ డి) అస్త్ర

**2. కింది వాటిలో టాక్టికల్ బాలిస్టిక్ క్షిపణి కానిది?**
ఎ) ప్రహార్ బి) హతాఫ్–2
సి) అబ్దాలీ డి) అగ్ని

**3. భారత రక్షణ, పరిశోధన సంస్థ ఏర్పాటైన సంవత్సరం?**
ఎ) 1982 బి) 1958
సి) 1985 డి) 1952

**4. బ్రహ్మోస్ క్షిపణి కార్యక్రమంలో భాగంగా కింది ఏ తరహా క్షిపణులను అభివృద్ధి చేస్తున్నారు?**
ఎ) యాఖోంత్ బి) బరాక్
సి) కె–15 డి) సాగరిక

**5. కింది వాటిలో Intermediate Range Ballistic Missile (IRBM)?**
ఎ) పృథ్వీ బి) అగ్ని–3
సి) అగ్ని–5 డి) సాగరిక

**6. భారత్‌లో ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణుల అభివృద్ధికి రూపొందించిన తొలి కార్యక్రమం?**
ఎ) ప్రాజెక్ట్ వెలియంట్
బి) ప్రాజెక్ట్ డెవిల్
సి) ఎ, బి డి) ప్రాజెక్ట్ ఇండిగో

**7. కింది వాటిలో సమగ్ర నిర్దేశక క్షిపణి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూపొందని క్షిపణి?**
ఎ) పృథ్వీ బి) అగ్ని–2
సి) అగ్ని–4 డి) నాగ్

**8. భారత సైన్యం తమ యుద్ధ సన్నద్ధతా పరీక్షల కోసం రుద్ర ఆక్రోష్ విన్యాసాలను ఎప్పుడు చేపట్టింది?**
ఎ) 2012, ఏప్రిల్ బి) 2012, మే
సి) 2012, జూన్ డి) 2012, జూలై

**9. దీర్ఘశ్రేణి భూతలం నుంచి గగనతలం క్షిపణి బరాక్–8ను గగనతల క్షిపణి రక్షణ వ్యవస్థలో భాగంగా భారత్‌తో పాటు ఏ దేశం సంయుక్తంగా అభివృద్ధి చేస్తున్నాయి?**
ఎ) రష్యా బి) ఫ్రాన్స్
సి) ఇజ్రాయెల్ డి) బ్రెజిల్



**10. ఘన ఇంధనాన్ని వినియోగించుకొని భూతలం నుంచి భూతలానికి ప్రయోగించే ప్రహార్ క్షిపణి పరిధి?**
ఎ) 75 km బి) 150 km
సి) 225 km డి) 300 km

**11. సైనిక బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని మొదట మణిపూర్‌లో అమలు చేసిన సంవత్సరం?**
ఎ) 1979 బి) 1980
సి) 1981 డి) 1982

**12. కింది ఏ విన్యాసాలను భారత్, అమెరికా 2005 నుంచి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి?**
ఎ) శతృజిత్ బి) యుద్ధ్ అభ్యాస్
సి) ఎ, బి డి) నోమాడిక్ ఎలిఫెంట్

**13. పశ్చిమ బెంగాల్‌లో నక్సలైట్‌లను అణచివేయడానికి భారత్‌సైన్యం, ఆ రాష్ట్ర పోలీస్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్?**
ఎ) Operation Pawan
బి) Operation Steeple Chase
సి) Operation Bluestar
డి) Operattion Viraat

**14. కింది నావికాదళం ర్యాంకుల్లో భారత సైనిక విభాగంలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాకు తత్సమాన ర్యాంక్?**
ఎ) Wing Commander
బి) Group Captian
సి) Commander
డి) Commoder

**15. భారత సాయుధ దళాల్లో వైద్యాధికారులకు వృత్యంతర శిక్షణను అందించే Indian Armed Forces Medical College (AFMC) ఎక్కడ ఉంది?**
ఎ) సైనిక్‌పురి బి) పుణె
సి) న్యూ ఢిల్లీ డి) మోవా

**16. College of Defence Management (CDM) ఎక్కడ ఉంది?**
ఎ) చెన్నై బి) పుణె
సి) సికింద్రాబాద్ డి) మోవా

**17. యుద్ధ సమయాల్లో అత్యున్నత వీర సన్మానం?**
ఎ) అశోక చక్ర బి) పరమ్‌వీర చక్ర
సి) మహావీర చక్ర డి) వీర చక్ర

**18. సాగరిక క్షిపణులను ఏ నౌకల్లో మోహరిస్తారు?**
ఎ) సుకన్య రకానికి చెందిన గస్తీ నౌకలు
బి) అరిహంత్ రకానికి చెందిన జలాంతర్గాములు
సి) బ్రహ్మపుత్ర రకానికి చెందిన చిన్న రకం యుద్ధ నౌకలు
డి) రాజ్‌పుత్ రకానికి చెందిన విధ్వంసకారులు

**19. INS జలాశ్వ అనేది?**
ఎ) చిన్న రకం యుద్ధనౌక
బి) విధ్వంసకారి
సి) ఉభయచర రవాణా డాక్ నౌక
డి) విమాన వాహక నౌక

**20. భారత వైమానిక దళం శిక్షణా కేంద్రం ఎక్కడ ఉంది?**
ఎ) చెన్నై బి) బెంగళూరు
సి) నాగ్‌పూర్ డి) షిల్లాంగ్

**21. కింది వాటిలో భారత సాయుధ దళాలతో సంయుక్తంగా నిర్వహించబడని సంస్థ ?**
ఎ) The National Defence Academy
బి) The Defence Services Staff College
సి) Counter Insurgency and Jungle Warfare School
డి) The college of Defence Management

**22. ఆపరేషన్ గుడ్‌విల్ అనేది భారత సైన్యం చేపట్టిన ఏ తరహా కార్యక్రమం?**
ఎ) మణిపూర్‌లో మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమం
బి) నాగాలాండ్ మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమాం
సి) అసోంలో బోడో మిలిటెంట్లను ఏరివేసే కార్యక్రమం
డి) జమ్ముకశ్మీర్‌లో మానవతా దృక్పథంతో చేపట్టిన కార్యక్రమం

**23. భారత ప్రధానులు వారి కుటుంబ సభ్యుల భద్రత కోసం Special Protection Groupను ఏర్పాటు చేసిన సంవత్సరం?**
ఎ) 1957 బి) 1958
సి) 1988 డి) 1989

**24. Commando Battalion for Resolute Act (COBRA) అనేది?**
ఎ) దేశ భూతల సరిహద్దుల్లో కాపలా విధులు నిర్వహిస్తుంది
బి) చైనా సరిహద్దుల వెంబడి గస్తీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది
సి) ఇండో–నేపాల్, ఇండో–భూటాన్ సరిహద్దులను పహారా కాస్తుంది
డి) నక్సలైట్ల కార్యకలాపాలను ఎదుర్కొనే సాయుధ విభాగం

**25. కింది వాటిలో ఉగ్రవాద నిరోధక, శీఘ్ర ప్రతిస్పందనా దళాల్లో ఉన్నత బాధ్యతలు కలది?**
ఎ) Special Protection Group
బి) National Security Guard
సి) Sashastra Seema Bal
డి) Central Reserve Police Force

**26. సరికాని జతను గుర్తించండి?**
ఎ) DRDO–1958
బి) ప్రాజెక్ట్ ఇండిగో–1960
సి) IGMDP–1980
డి) ప్రాజెక్ట్ డెవిల్–1960

**27. అగ్ని–5 అనేది?**
ఎ) IRBM తరహా క్షిపణి
బి) 2015 ఏప్రిల్ 19న పరీక్ష విజయవంతమైంది
సి) CANISTER ద్వారా ప్రయోగించే క్షిపణి
డి) భారత్–రష్యాల సంయుక్త క్షిపణి

**28. అగ్ని–2 అనేది?**
ఎ) మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణి (MRBM)
బి) IRBM తరహాకు చెందింది
సి) ఖండాతర్గత క్షిపణి (ICBM)
డి) జలాంతర్గాముల ద్వారా ప్రయోగించే క్షిపణి

**29. కింది వాటిలో SAM అనేది?**
ఎ) ఆకాష్ బి) త్రిశూల్
సి) అస్త్ర డి) బరాక్

**30. ప్రహార్‌కు సంబంధించి సరైనది?**
ఎ) భూతలం నుంచి గగనతలానికి ప్రయోగిస్తారు
బి) ద్రవ ఇంధనాన్ని వినియోగించుకుంటుంది
సి) 150 కి.మీ పరిధిలో భూతలం నుంచి భూతలానికి ప్రయోగించే క్షిపణి
డి) 150 కి.మీ. పరిధిలో గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి

**31. కింది వాటిలో భూతలం నుంచి భూతలానికి ప్రయోగించే క్షిపణి కానిది?**
ఎ) ప్రహార్ బి) బరాక్
సి) పృథ్వీ డి) శౌర్య

**32. అస్త్ర అనేది ఏ తరహాలో ప్రయోగించే క్షిపణి?**
ఎ) భూతలం–భూతలం
బి) భూతలం–గగనతలం
సి) గగనతలం–గగనతలం
డి) గగనతలం–భూతలం

**33. యూరోపియన్ క్షిపణి మిలాన్‌ను పోలిన భారత క్షిపణి?**
ఎ) బరాక్ బి) నాగ్
సి) అస్త్ర డి) పృథ్వీ

**34. హెలినా అనేది?**
ఎ) గగనతల రక్షణ వ్యవస్థ
బి) బాలిస్టిక్ క్షిపణుల రక్షక వ్యవస్థ
సి) ఉపగ్రహ నాశక క్షిపణి
డి) హెలికాప్టర్ ప్రయోగించే నాగ్ క్షిపణి

**35. Anti-Sea Skimmerగా వినియోగించే క్షిపణి?**
ఎ) నాగ్ బి) ఆకాశ్
సి) త్రిశూల్ డి) అగ్ని–5

**36. కింది వాటిలో సరిగా జతపరచనిది?**
ఎ) త్రిశూల్–SAM
బి) పృథ్వీ–SSM
సి) బరాక్–SAM
డి) ప్రహార్–AAM

**37. కింది వాటిలో సరికాని జత?**
ఎ) అస్త్ర–125 కి.మీ.
బి) హెలీనా–7 కి.మీ.
సి) త్రిశూల్–9 కి.మీ.
డి) బ్రహ్మోస్–270 కి.మీ.

**38. కింది వాటిలో Ramjet Air Breathing Propulsion Systemను కలిగి ఉన్న క్షిపణి?**
ఎ) త్రిశూల్ బి) నాగ్
సి) ఆకాశ్ డి) అస్త్ర

**39. యుద్ధ సమయాల్లో మిలిటరీ అవసరాల కోసం చిన్న చిన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించే క్షిపణి?**
ఎ) రోహిణి బి) అగ్ని–5
సి) ప్రహార్ డి) బరాక్

**40. రోహిణి అనేది?**
ఎ) గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి
బి) ఉపగ్రహ నాశక క్షిపణి
సి) భారతదేశ ప్రధాన రాడార్
డి) బాలిస్టిక్ క్షిపణి రక్షక వ్యవస్థ

**41. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన పైలట్ రహిత డ్రోన్ వ్యవస్థ?**
ఎ) నిశాంత్ బి) లక్ష్య
సి) అర్జున్ డి) పినాక

**42. కింది వాటిలో సరిగా జతపరచనిది?**
ఎ) BDL–హైదరాబాద్
బి) BEL–బెంగళూరు
సి) HAL–బెంగళూరు
డి) MIDHANI–ముంబై

**43. భారత నావికాదళం, భారత సైనికదళాల మధ్య తత్సమాన ర్యాంకుల ఆధారంగా కింది వాటిలో తప్పు జత?**
ఎ) Admiral–General
బి) Captian–Colonel
సి) Lieutnant–Flight Lieutnant
డి) Commander–Brigader

**44. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధీనంలోని College of Defence Management ఉన్నది?**
ఎ) ఖడక్ వస్లా బి) సికింద్రాబాద్
సి) పుణె డి) మోవా

**45. ఆర్మీ కమాండ్‌ల దృష్ట్యా కింది వాటిలో సరికాని జత?**
ఎ) దక్షిణ కమాండ్–జైపూర్
బి) ఉత్తర కమాండ్–ఉద్ధంపూర్
సి) ప్రధాన కమాండ్–న్యూఢిల్లీ
డి) తూర్పు కమాండ్–కలకత్తా

**46. భారత సైనికదళంలో అత్యున్నత ర్యాంకు?**
ఎ) Field Marshal
బి) Chief of Army Staff
సి) Marshal
డి) Admiral of Fleet

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.ఎ | 2.డి | 3.బి | 4.ఎ |
| 5.బి | 6.డి | 7.సి | 8.బి |
| 9.సి | 10.బి | 11.బి | 12.సి |
| 13.బి | 14.సి | 15.బి | 16.సి |
| 17.బి | 18.బి | 19.సి | 20.బి |
| 21.సి | 22.డి | 23.సి | 24.డి |
| 25.బి | 26.డి | 27.సి | 28.ఎ |
| 29.సి | 30.సి | 31.బి | 32.సి |
| 33.బి | 34.డి | 35.సి | 36.డి |
| 37.ఎ | 38.సి | 39.బి | 40.సి |
| 41.బి | 42.డి | 43.సి | 44.సి |
| 45.ఎ | 46.ఎ | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో..